రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

- ఓ మహిళకు తీవ్రగాయాలు
- దొరగారిపల్లెలో విషాదఛాయలు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 18 : మంచిర్యాల పట్టణంలోని రాజీవ్‌నగర్ శివారులోగల దొరగారిపల్లె సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దొరగారిపల్లె గ్రామానికి చెందిన ముల్క ఉదయ్‌కుమార్ (31), పత్తి నర్సింహ (35) అక్కడికక్కడే మృతి చెందగా, రమాదేవికి గాయాలైనట్లు ఎస్ఐ ముత్తె ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ముల్క ఉదయ్‌కుమార్ పని నిమిత్తం బైక్‌పై మంచిర్యాలకు వచ్చి తిరిగి వెళ్తున్నాడు. అదే క్రమంలో పత్తి నర్సింహ.. తన సోదరుడి అత్తమ్మ మృతి చెందిందని తెలియడంతో భార్య రమాదేవితో బైక్‌పై దొరగారిపల్లె నుంచి గద్దెరాగడి బయల్దేరాడు. గ్రామ సమీపంలోకి రాగానే ఎదురెదురుగా బైకులు ఢీకొట్టుకున్నాయి. దీంతో ముల్క ఉదయ్‌కుమార్, పత్తి నర్సింహకు తీవ్రగాయాలై, అక్కడికక్కడే మృతి చెందారు. నర్సింహ భార్య రామాదేవికి తీవ్ర గాయాలయ్యాయి. మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉదయ్ కుమార్ (ఫైల్) నర్సింహ (ఫైల్)

భార్య ప్రసవం కోసం వచ్చి అనంతలోకాలకు..

ఈ ప్రమాందలో మృతి చెందిన ముల్క ఉదయ్‌కుమార్.. భూపాల్‌లో ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నాడు. 2022లో మంచిర్యాలకు చెందిన పావనితో వివాహం జరిగింది. పావనికి వైద్యులు సోమవారం ప్రసవం డేట్ ఇవ్వడంతో ఉదయ్‌కుమార్ సెలవుపై 10 రోజుల క్రితం వచ్చాడు. తెల్లారితే భార్యకు ప్రసవం ఉందనే సంతోషంలో ఉండగా, ఈ క్రమంలో మృత్యువు ముంచుకొచ్చింది. పుట్టిబోయే బిడ్డను ఉదయ్ కళ్లారా చూసుకోకుండానే చనిపోవడం అక్కడివారిని ఎంతగానో కలిచివేసింది.

BEFORE THE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION TELANGANA AT HYDERABAD
FA 408 of 2023
In
CC 96 of 2020
(On the file of Dist Commission - Adilabad)
Between:
IFCO-TOKIO General Insurance Company Ltd., Represented by its Managing Director, Through Legal Manager, Somajiguda, Hyderabad. ...Appellant
And
1. Puppireddy Sucharitha Rani ...Respondent No. 1 / Complainant
2. Agricultural Office (A.O) Vemanapalli Mandal, Dist. Mancherial, T.S.& 2 others. ...Respondents
To
Puppireddy Sucharitha Rani, D/o. Puppireddy Sathyanaryana Reddy, W/o. Sandeep Kumar, Age: 35 yrs., Occ: Agriculture, R/o. Native of Jilleda Village, R/M. Vemanapalli, District Mancherial, T.S.
The above named Appellant Insurance Company filed an appeal before the State Commission of Telangana at Hyderabad challenging the order of the Dist. Commission Adilabad passed in the above CC. The notice sent to you was returned with an endorsement no such addressee. The correct address of yours is not known.
Hence, the Hon'ble State Commission ordered substitute service of notice to you. Take notice the above matter is posted to 25th November, 2024 at 10.30 AM for your appearance. If you fail to appear on the said date the matter will be decided against you. Hence fail not. Issued by the order of the State Commission.
Counsel for Appellant
Sd/- **SURI SRAVAN KUMAR,** Advocate
211, Gulrez Apts., Rajbhavan Road, Somajiguda, Hyderabad-500 082, **(M) 9246375635.**
Hyderabad, 11-11-2024.

BEFORE THE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION TELANGANA AT HYDERABAD
FA 407 of 2023
In
CC 95 of 2020
(On the file of Dist Commission - Adilabad)
Between:
IFCO-TOKIO General Insurance Company Ltd., Represented by its Managing Director, Through Legal Manager, Somajiguda, Hyderabad. ...Appellant
And
1. P.Krishna Shanthi ...Respondent No. 1 / Complainant
2. Agricultural Office (A.O), Vemanapalli Mandal, Dist. Mancherial, T.S. & 2 others. ...Respondents
To
P.Krishna Shanthi, D/o. Satyanarayana Reddy, W/o. Potu Narender, Age: 34 yrs., Occ: Agriculture, R/o. Native of H.No. 8-12/1, Srinagar Colony, Chennur, District Mancherial, T.S.
The above named Appellant Insurance Company filed an appeal before the State Commission of Telangana at Hyderabad challenging the order of the Dist. Commission Adilabad passed in the above CC. The notice sent to you was returned with an endorsement Addressee not located. The correct address of yours is not known.
Hence, the Hon'ble State Commission ordered substitute service of notice to you. Take notice the above matter is posted to 25th November, 2024 at 10.30 AM for your appearance. If you fail to appear on the said date the matter will be decided against you. Hence fail not. Issued by the order of the State Commission.
Counsel for Appellant
Sd/- **SURI SRAVAN KUMAR,** Advocate
211, Gulrez Apts., Rajbhavan Road, Somajiguda, Hyderabad-500 082, **(M) 9246375635.**
Hyderabad, 11-11-2024.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

హాజీపూర్, నవంబర్ 18 : మండలంలోని దొనబండ శివారులో జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్షెటిపేట మండలం ముత్యంపేటకు చెందిన రత్నం అశోక్, గంధం భాస్కర్ బైక్‌పై మంచిర్యాల నుంచి లక్షెట్టిపేట వైపు వెళ్తున్నారు. మహారాష్ట్రలోని సిరోంచకు చెందిన రాజారాం రాజారాం కుంటుంబం ఆటోలో దండేపల్లి మండలంలోని గూడెం వెళ్లి, తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో దొనబండ పెట్రోల్ బంక్‌లోనికి వెళ్తుండగా, బైకు ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న అశోక్, భాస్కర్‌తో పాటు ఆటోలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్ ద్వార మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

'గిరి' పిల్లలు చదువులో రాణించాలి

మాట్లాడుతున్న అధ్యక్షురాలు గోడం జంగుబాయి

జైనూర్, నవంబర్ 18 : గిరిజన పిల్లలు చదువులో రాణించాలని రాణి దుర్గావతి మహిళా ట్రైబల్ వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షురాలు గోడం జంగుబాయి అన్నారు. మండలంలోని రాసిమెట్ట గురుకుల జూనియార్ కళాశాలలో సోమవారం సోసైటీ సభ్యులతో కలిసి చదువు, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళాశాల, పాఠశాల మౌలిక సదుపాయాల గురించి, వారికి ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సోసైటీ ఉపాధ్యక్షురాలు ఆత్రం తులసీబాయి, సభ్యులు అనక రాంబాయి, కుర్సేంగ గంగాబాయి, ఆత్రం తీర్థబాయి, కుమ్రం రాయబారి, ఉపాధ్యక్షురాలు ఉయక తుల్సీబాయి, ప్రధాన కార్యదర్శి తుల్సీబాయి, పంచుతాయి, రాంబాయి, ఏత్మబాయి, తానుబాయి, లక్ష్మి, శారద, మెస్రం శకుంతల బాయి, రూపబాయి, శోభబాయి కళాశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ఇంటింటా మరుగుదొడ్లు ఉండాలి

- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ దోత్రే


గోడ ప్రతులను విడుదల చేస్తున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 18 : జిల్లాలో ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్లు కలిగి ఉండాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జిల్లా అధికారులతో కలిసి ప్రపంచ టాయిలెట్ డే గోడ ప్రతులను ఆవిష్కరించారు. బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్‌లో భాగంగా గ్రామాలను శుభ్రంగా ఉండేలా భాగస్వామ్యమవుదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎస్‌బీఎం జిల్లా సమన్వయకర్త నజర్ అహ్మద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అలాగే సబ్‌కలెక్టర్‌తో కలిసి జిల్లా అధికారులతో ప్రజాపాలన విజయోత్సవాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. 19 నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రతి మండల కేంద్రంతో పాటు ఆ మండలంలోని 2 గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టాలని, గ్రామస్థాయిలో అన్ని శాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

నస్పూర్, నవంబర్ 18 : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు సమన్వయంతో పరిశీలించి, త్వరగా పరిష్కరించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా భీమారం, తాండూర్, దండేపల్లి, నెన్నెల, వేమనపల్లి, మంచిర్యాల, నస్పూర్ ప్రాంతాలకు చెందిన ప్రజలు దరఖాస్తులను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

భూ సమస్యలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలి

అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

ఆసిఫాబాద్ టౌన్,నవంబర్18 : భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించారు. ఎ స్పీ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆయా పోలీస్‌స్టేషన్ లో పరిధిలోని దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సీఐ, ఎస్ఐలకు సూ చించారు. ప్రజలు సైబర్ నేరాలపట్ల అ ప్రమత్తంగా ఉండాలని, అత్యవసర స మయంలో డయల్ 100 లేదా 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

'ఆదివాసులపై దాడి హేయమైన చర్య'

వేమనపల్లి, నవంబరు 18 : ఆదివాసులపై దాడి హేయమైన చర్య అని, తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం అన్నారు. గిరిజనులతో కలిసి సోమవారం విలేకరులతో మాట్లాడారు. కల్లెంపల్లి గ్రామానికి చెందిన గిరిజనుడు కుర్సం రవీందర్ లక్క కోసం ఈ నెల 15న అడవికి వెళ్లగా, వేమనపల్లి ఎఫ్ఎస్‌వో బేగ్, ఎఫ్‌బీవో సోఫియా బేగం, ఆమె భర్త పాషా దాడి చేశారన్నారు. రవీందర్‌ను నెన్నెల రేంజ్ కార్యాలయంలో బంధించి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణతో కలిసి రక్తం వచ్చేలా కొట్టారని పేర్కొన్నారు. ఈ విషయంపై ఆదివార నీల్వాయి పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు రవీందర్ ఫిర్యాదు చేశాడన్నారు. సంఘటనను కప్పిపుచ్చుకునేందుకు అటవీ అధికారులు బాధితుడు రవీందర్‌పై తప్పుడు కేసు పెట్టారని పేర్కొన్నారు. గిరిజనులు అడవుల్లో పండ్లు, లక్క, చీపురు పుల్లలు, వన మూలికలు ఏరుకునేందుకు 2006 చట్టంలో అనుమతులున్నాయని తెలిపారు. అటవీ అధికారులు చట్టాన్ని తుంగలో తొక్కి దాడులు చేయడం సరైంది కాదన్నారు. ఉన్నతాధికారులు బాధితునికి న్యాయం చేయాలని, దాడి చేసిన అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు లక్ష్మణ్, సత్యం, గణేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎర్మ పున్నం

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

చెన్నూర్, నవంబర్ 18 : జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చెన్నూర్ మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల (బాలుర) పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కేవీఎం ప్రకాశ్‌రావు సోమవారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి (అండర్-14) షార్ట్‌పుట్‌లో జే స్వాతిక్ (బంగారు పతకం), 80 మీటర్ల హర్డిల్స్‌లో కే మణికంఠ (సిల్వర్ పతకం) సాధించినట్లు పేర్కొన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో డిసెంబర్ 2 నుంచి నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పూలే గురుకులాల సొసైటీ కార్యదర్శి సైదులు, జిల్లా సమన్వయ కో ఆర్డినేటర్ గోపిచంద్, డీసీవో శ్రీధర్, ప్రిన్సిపాల్ కేవీఎం ప్రకాశ్‌రావు, పీఈటీలు విజయ్‌కుమార్, ప్రభాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

రుచికరమైన భోజనం అందించాలి

కౌటాల, నవంబర్ 18 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని కౌటాల ఎంపీడీవో కోట ప్రసాద్, ఎంఈవో గావుడే హన్మంతు అన్నారు. కౌటాల జడ్పీ హెచ్ఎస్‌లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందడంలేదని వచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, కూరగాయలు, గుడ్లు, బియ్యం తదితరాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు మెనూ ప్రకారం భోజనం అందించాలని, నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తలోడి ప్రాథమిక పాఠశాల, మండల కేంద్రంలోని కేజీబీవీని ఎంఈవో గావుడే హన్మంతు ప్రార్థన సమయానికి ముందే సందర్శించారు. విద్యార్థుల హాజరు, చదువడం, రాయడం, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. డిసెంబర్ 4న జరిగే ఎన్ఏఎస్ టెస్ట్‌కు విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు.

ఉమ్మడి జిల్లాకు తృతీయ స్థానం

నస్పూర్, నవంబర్ 18 : మెదక్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి బాలికల వాలీబాల్ (అండర్ 14) పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించిందని ఎస్జీఎఫ్ సెక్రటరీ ఫణిరాజా తెలిపారు. జట్టును మంచిర్యాల డీఈవో యాదయ్య, కోచ్ శ్రీనివాస్, పీఈటీ రామ్మోహన్, యాకూబ్, అనుదీప్ అభినందించారు.

ఎస్ఐల బదిలీ

కాగజ్‌నగర్, నవంబర్ 18 : కాగజ్‌నగర్ మండలంలో ముగ్గురు ఎస్ఐలను బదిలీ చేస్తూ సోమవారం ఐజీ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ మహేందర్‌ను కాగజ్‌నగర్ మండలం ఈజ్‌గాం పోలీసు స్టేషన్‌కు.., ఈజ్‌గాం ఎస్ఐ రమణ్‌కుమార్‌ను జిల్లా కార్యాలయానికి బదిలీ చేశారు. టాస్క్‌ఫోర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సందీప్‌కుమార్‌ను కాగజ్‌నగర్ మండల రూరల్ ఎస్ఐగా బదిలీ చేశారు.

పానకల్ సొసైటీకి ఉత్తమ అవార్డు

అవార్డు అందుకుంటున్న పానకల్ సింగిల్ విండో చైర్మన్ రవి

జన్నారం, నవంబర్ 18 : మండలంలోని పానకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉత్తమ అవార్డుకు ఎంపికవగా, కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా సోమవారం కలెక్టరేట్‌లో చైర్మన్ అల్ల రవి, కార్యదర్శి కావటి రాజన్న అవార్డుతో పాటు, ప్రశంసా పత్రం అందుకున్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, వరిధాన్యం కొనుగోలు డబ్బులను సకాలంతో అందించి, రైతుకు మెరుగైన సేవలు అందించినందుకు అవార్డు అందుకున్నట్లు చైర్మన్ అల్ల రవి తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీవో సంజీవరెడ్డిఉన్నారు.

హత్యాయత్నం కేసులో ఒకరికి జైలు శిక్ష

దహెగాం, నవంబర్ 18 : హత్యాయత్నం కేసులో మండలంలోని ఒడ్డుగూడ గ్రామానికి చెందిన బుర్స పోశంకు మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ జిల్లా అసిస్టెంట్ సెషన్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి యువరాజ్ సోమవారం తీర్పునిచ్చినట్లు ఎస్ఐ కందూరి రాజ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 2022, అక్టోబర్ 27న చిన్నరాస్పల్లి గ్రామానికి చెందిన చాపిల బాపు పొలం పనికి వెళ్లివస్తుండగా ఒడ్డుగూడ గ్రామానికి చెందిన బుర్స పోశం పాత కక్షలను పనుసులో పెట్టుకొని దాడిచేశాడు. బాధితుడి భార్య చాపిల కళ ఫిర్యదు మేరకు అప్పటి ఎస్ఐ సనత్‌కుమార్ కేసు నామోదు చేసి దర్యప్తు చేపట్టారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం సోమవారం నిందితుడికి శిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

అక్రమ కట్టడాల తొలగింపు

సీసీసీ నస్పూర్, నవంబర్ 18: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను సోమవారం అధికారులు తొలగించారు. నస్పూర్ తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీశ్ ఆధ్వర్యంలో నస్పూర్ శివారులోని సర్వేనెంబర్ 64 చెరువు శిఖం అసైన్డ్ భూమిలో నిర్మించిన 4 షెడ్లు కూల్చివేశారు. భూమి చుట్టూ వేసిన ఫెన్సింగ్‌ను తొలగించారు. మున్సిపాలిటీలో ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో అక్రమ కట్టడాలు చేపడితే కూల్చివేతలు తప్పవన్నారు. ఇప్పటికే అక్రమ కట్టడాలు గుర్తించామని, రెండు రోజులు పాటు తొలగింపు కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి యశ్వంత్, ఆర్ఐ మాంతయ్య, తదితరులు ఉన్నారు.

కట్టడాలను పరిశీలిస్తున్న నస్పూర్ తహసీల్దార్, కమిషనర్

ప్రశాంతంగా గ్రూపు-3 పరీక్షలు

హాజీపూర్, నవంబర్ 18 : గ్రూప్ -3 పరీక్ష రెండోరోజు ప్రశాంతంగా ముగిసింది. వేంపల్లి గ్రామ శివారులోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో పూర్తి సౌకర్యాలతో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 గంటలకు అభ్యర్థులు చేరకోగానే, గేట్లను మూసివేశారు. 264 మందికి గాను ఇద్దరు గైర్హాజరయ్యారు. అనంతరం జవాబు పత్రాలను సీల్ వేసి, హాజీపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రావ్ దేశ్ పాండే పోలీసులకు అందజేశారు. పోలీసులు కలెక్టరేట్‌లో భద్రపర్చారు.

కాగజ్‌నగర్, నవంబర్ 18 : కాగజ్‌నగర్ పట్టణంలో గ్రూపు-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. 9 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా అన్ని విధాల సౌకర్యాల మధ్య రెండు రోజులు పరీక్షలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

'ముందస్తు అరెస్టులు సిగ్గు చేటు'

దేవాపూర్ పోలీస్ స్టేషన్‌లో సేవాలాల్ సేన నాయకులు

కాసిపేట, నవంబర్ 18 : ముందస్తు అక్రమ అరెస్టులు చేయడం సిగ్గు చేటని, ఇలాంటి చర్యలు అప్రజాస్వామికమని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీరా తిరుపతి నాయక్ మండిపడ్డారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో సోమవారం రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇన్‌చార్జికి వినతి పత్రం ఇవ్వాలని సేవా లాల్ సేన రాష్ట్ర కమిటీ ప్రకటించడంతో కాసిపేట మండలంలోని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీరా తిరుపతి నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీరా రాజేశ్‌ను ముందస్తు అరెస్ట్ చేసి, దేవాపూర్ పోలీస్ స్టేషన్‌లో తరలించారు. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని లగచర్ల, తదితర గ్రామాల్లోని గిరిజనుల భూములను లాక్కోవాలని చూస్తున్న ప్రభుత్వ కుట్రను తిప్పికొడతామన్నారు. వ్యవసాయం చేసుకొని బతికే గిరిజన రైతుల భూముల జోలికి వస్తే సేవాలాల్ సేన ఉద్యమిస్తుందని స్పష్టం చేశారు.

ఉద్యోగులకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

సీసీసీ నస్పూర్, నవంబర్ 18 : సింగరేణి ఉద్యోగులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం యాజమాన్యం కృషిచేస్తుందని శ్రీరాంపూర్ ఎస్వోటూ జీఎం సత్యనారాయణ పేర్కొన్నారు. నస్పూర్ కాలనీలో ఆధునీకరిస్తున్న సీఈఆర్ క్లబ్ పనులను ఆయన పరిశీలించారు. నస్పూర్‌కాలనీ సీఈఆర్ క్లబ్ ఫంక్షన్లు చేసుకునేందుకు అనుకూలంగా ఉంటుందని, మిగిలిన ఆధునీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. డీజీఎం పర్సనల్ అరవిందరావు, సివిల్ డీజీఎం ఆనంద్‌కుమార్, ఈఈ సత్యనారాయణ, సీనియర్ పీవో కాంతారావు, పాల్ సృజన్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

బెల్లంపల్లి, నవంబర్ 18 : బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, వారి సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిని కాదని ఎన్నుకున్న వారి కోసం అధికారంలోనికి వచ్చిన 350 రోజుల తర్వాత ప్రజాదర్బార్‌ను ఏర్పాటు చేశారని ఆరోపించారు. 352 రోజులలో 32వసారి బెల్లంపల్లికి వచ్చినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఒక రోజు కార్యక్రమంలా కాకుండా ప్రజాదర్బార్‌ను నిరంతరం కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని తెలిపారు.

బకాయిలు విడుదల చేయాలి

నస్పూర్, నవంబర్ 18 : బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్, టీజీఎస్ సంఘాల నాయకులు కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి పత్రం అందించారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 19 వేల మంది దళిత పిల్లలు, 6 వేల మంది గిరిజనుల పిల్లలు చదువుతున్నారని, వీరికి ఫీజులను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాగం శ్రీకాంత్, ఈదునూరి అభినవ్, దుర్కె మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 18 : బెస్ట్ అవైలబుల్ పాఠశాలల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్, డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ ఏవో మధూకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయి కృష్ణ, రాష్ట్ర నాయకుడు రమేశ్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీకానంద్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

భీమారం, నవంబర్ 18 : జైపూర్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ నాయకులతో పాటు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. మద్దికల్, భీమారం, కొత్తపల్లి, పోతన్‌పల్లి గ్రామాల్లో ప్రారంభించగా, సీఈవో అర్జున్, పీఎసీఎస్ డైరెక్టర్లు పానుగంటి లచ్చన్న, ఆత్కూరి పోశమ్మ, మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు ఆత్కూరి రాము, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోహన్ రెడ్డి, నాయకులు చేకూర్తి సత్యనారాయణరెడ్డి, బోగే సమ్మయ్య, బానోత్ అమర్ సింగ్ నాయక్, ముంజం శ్రావణ్, డేగ రమేశ్, చింతవ సృజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ కోయ సంఘం ఎన్నిక

కౌటాల, నవంబర్ 18 : కౌటాల మండల కేంద్రంలోని కుమ్రం భీం భవనంలో సోమవారం ఆదివాసీ కోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సోయం చిన్నయ్య ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా సిడాం అశోక్, గౌరవాధ్యక్షుడిగా నైతం బాజీరావ్, ఉపాధ్యక్షుడిగా సిడాం సురేశ్, ప్రధాన కార్యదర్శిగా తలండి దిలీప్, కార్యదర్శులుగా మడావి సంతోష్, కుడ్మేత ఆత్మారాం, కార్యవర్గ సభ్యులుగా కనక వసంత్, వెలంది సంతోష్, దిలీప్, తలండి మధూకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

షీ టీం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మందమర్రి, నవంబర్ 18 : మహిళలు, బాలికలు, విద్యార్థినులు షీ టీమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ బృందం సభ్యులు సూచించారు. మందమర్రి పట్టణంలోని గాంధీనగర్‌లో గల ప్రభుత్వ బాలుక ఉన్నత పాఠశాలలో సోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీమ్ కానిస్టేబుల్ శ్రావణ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

జైనూర్, నవంబర్ 18 : రైతులు తమ పత్తి పంటను సీసీఐ కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని పీ